కనఁజను మహాంతికంగావున
ననతితముగఁ బెద్దసంతోష జనని కుమారా. ౧౬

క. అన్నలనక్కలతోఁబో
రెన్నముగను సహోదరులతో నల్లరిగనుచు
నెన్నఁడునుఁ బలుకఁ బలికినఁ
దన్నలుగన్నవారు తల్లిదండ్రి కుమారా. ౧౭

క. కోపమునన్నియుఁ జెడిని
దీనుకతిని వేగమూఁతి లేచిగడుగుటల్
కోంచెముజదివియుమాపులు
మాంచముపెంపుఁ బెంచుకొనుట మంచి కుమారా. ౧౮

క. ఏబువ్వబెట్టెనుదిను
మాబువ్వబెట్టుమనుచు నలుగకుకడవన్
నీబువ్వలేకఁ గోఁకొర
ఈబువ్వనుబెట్టుఁ బంతులయ్య కుమారా. ౧౯

క. కొట్టుకొనన్ మొగగాని
గొట్టెలచల్లుడుగాని కోపపడకుమీ
కుట్టలతో జట్టుకట్టని
జట్టుకొనియు లేచిపొమ్ము సాగను కుమారా. ౨౦

క. అంతెనియింతని కంటను
గంతులు వేసినను మేలు గలుఁగను బడిలోఁ
బంతులుకోపము సేయును
సంతోషముతోఁ బెంచికి సాగు కుమారా. ౨౧

క. చూచినవస్తువులను దలి
దాచినవస్తువులదెచ్చి తనకిమ్మని సె
వాచకయుండగ బలుమరు
నాచారముగాదు నీకు నరయ కు. ౨౧

క. సొమ్ములుసొగసులుగోరకు
కమ్మనిపచ్చళ్లుఁ గూరగాయలెప్పన్ జే
తెమ్మనిమారము సేయక
తమ్ములతోఁ గూడి చదువఁదగును కు. ౨౨

క. తలదువ్వికొనియుఁ బువ్వులు
గలకొలఁదిని బెట్టికొనియు గాఁగున నెట్టెకైకోఁ
గలనీళ్ళుబోసికొనినీ
చలువవసరము దొడిగి బడికిఁ జనుము కు. ౨౩

క. పుస్తకములు చింపియు నీ
వస్త్రంబులు మురికి సేయ వలదు చెప్పన్ నే
మోస్తరునఁ జరుగనివ్వకు
పస్తుగ బడి చెప్పుడు బోకు బాల కు. ౨౪

క. తెంపునఁ బెద్దల నిసు
బంపినబడి తిట్టుపోక బాజారులలో
గొంపలవెంబడిఁ దిరిగిన
సొంపలువారు ప్రియము సేగిఁ తెరె కు. ౨౫

క. బలముగఁ దినిపెరిగిననిను
పొలములువసీమున్న దున్నపోతని మనుగా

కేసరిగారి లేఖలు

13576

శ్రీ

కుమార శతకము

అక్షరములతరగతిమొదలు

ప్రయిమరి తరగతివఱకు

చదువుబాలుర కత్యంతోపయోగముగా

ఫిరంగిపురములోని

హిందూస్కూలుమాష్టరు

చిల్కా వేంకటకృష్ణయ్యచే

రచియింపఁబడియె.

పబ్లిషర్సు

రామా అండ్ కో

ఏలూరు, కృష్ణాజిల్లా.

నాల్గవకూర్పు 2000 ప్రతులు.

1915 సం॥ ఏప్రియలు.

ఏలూరు

రామా ముద్రాక్షరశాలయందు ముద్రితము.

వెల రు 0—1—0.

PRINTED AT THE RAMA PRESS, ELLORE.

బ్రహ్మోత్తరఖండము-హరికథ

ఆర్యులారా!

ఇదివరకు పురాణాంతర్గతములగు ననేక ఇతిహాసములను బహుజనగ్రాహ్యములుగా నుండునటులను, భక్తిబోధకములుగా నుండునటులను, విద్వత్ప్రశస్తములుగ నుండునటులను "హరికథ" యనునామముతో పద్యగద్యాత్మకమై మనోహరములగు కీర్తనలతో నలంకరింపఁబడిన గ్రంథములనేకములు కలవు. అష్టాదశపురాణములలోఁ బదిపురాణములు శివోత్కర్షను ఘోషింపుచుండఁగా తత్సంబంధములగు కథలలో నొక్కదానినైన హరికథారూపమున నిదివరకు వెల్లడియైయుండకుండుట విచారణీయము.

ఇప్పుడట్టిలోటంత పరిపూర్ణముగాఁ దీరునటుల లోటుగుండ నివారణముగ నిదివరకు రామాయణమును హరికథగా నొనరించిన భక్తుండును నగు శ్రీతాడ్యూరి నారాయణకవిగారు స్కాందపురాణాంతర్గతమగు బ్రహ్మోత్తరఖండమను మహాకథాగ్రంథమును హరికథారూపమగు పద్యగద్య కీర్తనలతో 216 పుటలుగల మంచిగ్రంథమును రచియించి యున్నారు. ఒకవేళ రెండువందల పదహారు పుటలుగల గ్రంథమును ఒకరాత్రి హరికథగాఁ జెప్పుట దుర్ఘటముకదాయని కథకులకుగాని, పాఠకులకుఁగాని సంశయము కలుగవచ్చును. కాని గ్రంథమును జదివిచూచినచో నాసంశయము నివారణము కాకమానదు. ఎట్లన ఈగ్రంథమునందు పదమూడు కథలు విడివిడిగా వ్రాయఁబడినవి. ఈకథలు అవకాశమునుబట్టి రాత్రికి రెండుగాని ఇంకా క్లుప్తముగా ముగింపవలెనని యున్నయెడల నొకటిగాని కథకులు ప్రదర్శింపవచ్చును.

వెల రు 1—0—0. పోస్టుఖర్చులువేరు.

ఈగ్రంథకర్తచే రచియింపఁబడిన రామాయణము హరికథ రు 1—8—0.

రావూ అండ్-కో,
ఏలూరు, కృష్ణాజిల్లా.

శ్రీ

కుమారశతకము

క. శ్రీమద్వేంకటగిరివర
ధామంబున నిల్చి భక్తతతిఁ బ్రోచు చునా
నామజవరదుం డెప్పుడు
నీమృదుశతకంబుఁ గరుణ నేలు కుమారా.

క. కంజభవాదుల చేతన్
పుంజముగా నిత్యముఁ గొలుచు పూనికఁ గలవా
యంజనకొండుకీశతకము
రంజింపఁగఁ జేయుఁ గాత రాజకుమారా.

క. కవితనుఁ గలిగించిన యా
కవిమొదలగు సంస్కృతాంధ్రకవులకు మ్రొక్కెన్
సవినయముగఁ జేయుచు నీ
కవి చెప్పఁ గుమారశతకకవితఁ గుమారా.

క. చదివిన పెద్దలు సభనా
దనరేశిక తెలుఁగటంచు మనెంచఁ గవలెన్
చదివెడి పసిబిడ్డలకును
జదువని పెద్దలకుఁ దెలియు నొప్పు కుమా.

క. తల్లికిఁ దండ్రికి గురువున
కెల్లప్పుడు దండమిడుచు నేఁ జనినన్

మెల్లఁగవారలసుడుగుము
కల్లలుమాటాడమంచిగాదు కు. ౫

క. నిద్దురలేచియుమంచము
నొద్దననిలుచుండి వేడ్క నో దైవమనే
ప్రొద్దంతసేయుపనులను
వృద్ధిగఁబ్రోవుమని వేడుమీవు కు. ౬

క. ప్రొద్దునసనిద్దురలేచియుఁ
జద్దినిఁదిని వేగఁనీవు జదువులపంతుల
యొద్దకుఁజనిఆఆలను
దిద్దికొనుచునుండుమయ్య దినము కు. ౭

క. తెలతెలవారఁగ లేచియుఁ
బలుదోమియుముఱికిలేనిపంచలతోనీ
పలకయుఁబలపముఁబుస్తక
ములు జేకొనిబడికిఁజనుము ముద్దు కు. ౮

క. కచ్చికతోఁబలుదోమియు
ముచ్చలుకొకాళ్ళుచలువ మొలబట్టలుమేల్
కుచ్చులకొప్పైఁబెడుకొని
ముచ్చటగాబడికిఁబొమ్ముముద్దు కు. ౯

క. పిల్లలుపిలిచినతోడనె
యెల్లరిలేకుండలేచి యతి వేడుకతో
జల్లఁగఁజనిబడిలోపల
బల్లపయినిఁగూరుచుంట బాగు కు. ౧౦

క. అబ్బాయీబడిలోనికి
గొబ్బునఁ బోకున్న నిన్నుఁ గొండఱు పెల్లల్
దబ్బున నీవ్వుకఁ బోవుదు
దెబ్బ లబ్బా యనిన విడువరయ్య కు. ౧౧

క. బడిలోనికిఁ బొమ్మనఁ గను
దడకడయని దిగులు జెంది తట్టలగాదల్
పడకటిగదులను పిడకల
గుడిసెలలో దాగకయ్య గోల కు. ౧౨

క. పప్పులు బెల్లము తెమ్మని
తిప్పలు బెట్టకుము నీకుఁ దెచ్చిన వియుస
యప్పయొసఁగినవానినిఁ
దప్పక దీసికొని బడికి తరలు కు. ౧౩

క. అమ్మను బాల్పరుగులు తే
తెమ్మని తంటాలు బెట్టఁ దేజాలక లే
తెమ్మని కోపము సేయును
అమ్మయిడిన దానిఁ గుడిచి యరుగు కు. ౧౪

క. పాచిముఖంబున లేచియు
గోచిని మొలఁ బెట్టికొనక గుడుగుడుగుంచాల్
పాచికలాడుచునుండిన
జీచీయని తల్లిగొట్టుఁ జన్నికు. ౧౫

క. ఇతరుల యొంగిలియన్నముఁ
గతుకంగాఁ బోకు వారిఁ గలనోగముని

కోపించును మాతృకకుఁ గావున
నపనిత్యము చేయ నకొంచక జనవదు కు. ౧౬

క. అన్నలదమ్ములతోఁ
గన్నముగనుమా వారి సెల్లెలిగనుమీ
కన్నగనులకుఁ గలిగిన
దన్నులు గన్నారు తల్లిదండ్రి కు. ౧౭

క. కొంచెమునన్నయుఁ దీవిద
లించకతిని వేగముగా లేచికొనుగుటల్
కొంచెముజదివియు మాపులు
ముంచుము మెప్పించుకొనుట మంచి కు. ౧౮

క. ఏపువ్వ ఱెక్కనుదిను
నాపువ్వే ఱెక్కమనుచు నలుగకుకడపా
లేపువ్వలేక గాకొంచెము
నాపువ్వను బెట్టుఁ బంతులయ్య కు. ౧౯

క. కొంచెమున్ మోసగాని
కొండెలచెల్లెలుగాని గానికోపపడకుమీ
కుఱ్ఱలతో జూదములాడని
జూదకొనియు లేచిపొమ్ము సాగను కు. ౨౦

క. అంగనియింతని గంటను
గింతులు వేసిన నుమేలు గలుగ మబద్ధంబుల్
బంతులకోపము సేయును
సంతోషముతో బడికి సాగు కు. ౨౧

క. చూచిన వస్తువులను దలి
దాచిన వస్తువుల దెచ్చి తనకిమ్మని సో
వాచకయము గకుఁ బలుమరు
నాచారము గాదు నీకు నరయఁ గు. ౨౨

క. సొమ్ములు బాగసులు గోరకు
కమ్మని పచ్చళ్లఁ గూరగాయ లెప్పుడు తే
మ్మని మారము సేయక
తమ్ములతోఁ గూడి చదువఁదగును కు. ౨౩

క. తలదువ్వి కొనియుఁ బువ్వులు
గలకొలఁదిని బెట్టికొనియు గాఁగెనటికెలోఁ
గలనీళ్లు బోసికొనినీ
చలువ పరయఁ దొడిగి బడికిఁ జనుము కు. ౨౪

క. పుస్తకములు టోపియు నీ
వస్త్రంబులు మురికి సేయ వలదెప్పుడు నే
మో స్తరునఁ జిరుగనివ్వకు
పస్తుగ బడి కెప్పుడుం బోకు శాల కు. ౨౫

క. తెంపునఁ దలిదండ్రులు నిను
బంపిన బడి తప్పి పోక బాజారులలోఁ
గొంపల వెంబడిఁ దిరిగిన
చెంపలు వాయింత్రు వేగఁ జేర కు. ౨౬

క. బలముగఁ దనకెదిరిగిన నిను
పొలములు వడి దున్ను దున్నపోతంచు నగా

తలవంచి చదివిన సుజన
ములుగని మొనగాఁడవగుము భువిని కు. ౨౭

క. ఎక్కడనైననుగోడల
బొక్కలలో వ్రేళ్లుబెట్టఁబోకుముపాముల్
చక్కఁగ ముచుకొనియున్న జు
రుక్కునఁ గరువంగఁ జూచు నూహింపు కు. ౨౮

క. నాపులనుఁ దొంగిచూడకు
మాపుల పల్లకికిఁ బోయి యాటాడకుమీ
త్రోవను నెగురుచుఁ బోవకు
నీపల మోసంబు వచ్చునయ్యా కు. ౨౯

క. బొమ్మలు బోగమువాండ్రను
దొమ్మరివాండ్రాడుచుండఁ దోవను సావా
సమ్మున కేపిల్లవానిను
న్మొగ్గఁగను బోయి నిల్వరాదు కు. ౩౦

క. పెండ్లని బాజారు నపిని
యిండ్లకుఁ జని డబ్బు గింజలిమ్మని మారా
ముండ్లను జేసినఁ దల్లియు
బండ్లను బటపటను గొరికి పాము కు. ౩౧

క. ఎండలవానలలోఁ బల
కొండలవాగులకుఁ జెరువు కోనేళ్ళకుఁ బో
కుండుము కాళ్లారిన నొ
క్కండమునను లేవదియ్యఁ గలఁడె కు. ౩౨

క. కుక్కలఁ గాకులఁ గ్రద్దల
మక్కునతోఁ బాఱువవ్వ మార్గస్థులకున్
డక్కునఁ దగిలినవారు పె
టక్కునఁ గొట్టుదురు చెంపపెట్లు కు. ౩౩

క. ఆట్లాడఁ బోయి పెద్దలు
పోట్లాడఁగఁ జేయకయ్య బుద్ధిగలిగినా
తిట్లాడక బాలురతోఁ
గొట్లాడకుఁ గూడి యాడికొనుము కు. ౩౪

క. పండుగదినములలోపల
దండిగ భుజియించి తల్లిదండ్రులకో నే
యుండుము వీధులలోపల
పుండాకోరులను గూడఁ బోకుము కు. ౩౫

క. పెద్దలు పిలచినవారల
యొద్దకుఁ జనివారు సెప్పు నుచితములగు బల్
బుద్ధులమాటలు విని పెర
సుద్దులకును బోక చదువుసుమ్ము కు. ౩౬

క. చదువనఁగ వ్రాలుఁ జేయుట
చదువాయది గొల్లవాని చదువే కాదా
చదివిన దర్థము సెప్పెడి
చదువే చదువయ్య బాగఁ జదువు కు. ౩౭

క. చక్కఁగఁ జదువఁగ నేరక
కొక్కెరమాటలను నేర్చి కొన్ని జనంబుల్

కుక్కనుచీకొట్టినగతి
నెక్కడికిని జేరనియ్య రెవరు కు. ౩౮

క. పాటలు పాడఁగ నేర్చినఁ
గోటివరాలిచ్చు ప్రభువైనఁ గోరుదురని నుమేల్
పాటలు పాడుమటందురు
కోటలు గోరాజువైనఁ గోరి కు. ౩౯

క. ఇతరులకుఁ జదువు బాగుగ
సతికినదనిదిగులుపడక యభిమానముతో
సతతము విడువక చదివిన
నతిశయముగఁ జదువు నీకు నబ్బు కు. ౪౦

క. ఎక్కము వెనుకలుకానులు
తెక్కసమాసములు చదువఁ దలనని దో నే
లెక్కయినరాదుగావున
ముక్కముగా నేర్చుకొనుము ముందు కు. ౪౧

క. చదివినది మఱచిపోకుము
చదువఁగవలసినదిబాగ చదువుకొనుము తేఁ
పదిమాఱిదిచదివెదనని
మది మునఁ దిరుగకుము తేఁపుమాపుఁ గు. ౪౨

క. ఇతరులను జూచి లెక్కలు
సతతము వేయుటయు వ్రాయఁ జనఁగూడదు రా
మతిహీనవనానుతుది నీ
గతియంతే తెలివిరాదు గదర కు. ౪౩

క. ఒజ్జలుచెప్పిననీతులు
బొజ్జననిడికొనుము మఱువఁబోకుముబడిలో
గుజ్జగుతాటాకులు నీ
గజ్జెలగంటమునవ్రాయఁ గనుము కు. ౪౪

క. కాపీబుక్కులుచక్కఁగ
నీపెన్సిలురూళ్లువేసి నీటుగదస్తూ
రీపాటిలోపముంచక
రాపాడఁగవ్రాయవలయు రా సుకు. ౪౫

క. బడియందుజనువునప్పుడు
గుడగుడయనిమాటలాడఁగూడదు పాఠాల్
తడబడకఁజదువవల్లయును
విడువఁడురా లేఁదటన్న వినుము కు. ౪౬

క. దీటగుపాఠముపద్యము
ధాటిగఁజదువంగవలయు ధైర్యముతోనే
మాటడిగినఁజెప్పిననీ
సాటియెవరు లేరటంద్రు సభను కు. ౪౭

క. నీపుస్తకమునుబలకయు
మాపులుమధ్యాహ్నమయిన మఱువకుబడిలో
నేపిల్లవాఁడుజూచిన
రూపయిననుజూపఁడయ్య రూఢి కు. ౪౮

క. పంతులులేనప్పుడు ర
వ్వంతయునల్లరినిఁజేయ వలవదు వారా

చెంతలఁ గనుగొని నీచే
యంతయుఁ బగులంగఁ జేతు రయ్య కు. ౪౯

క. కసరెనుపంతులటంచును
మసెలపయినిదాగిబడికి మసలిన దల్లే
పసివాడవనుచుఁ జూడదు
కసపిసనలుపుజుమి చెవులుకందఁ గు. ౫౦

క. ఒంటికిరెంటికిననిజని
కొంపలలోఁ గూర్చి యాడుకొనఁ బోకుము గా
తంటాలు బెట్టిపంతులు
గంటయునను నిలువఁ బెట్టు గదర కు. ౫౧

క. పప్పులుపండ్లుమిఠాయిలు
నప్పచ్చులుదినుచుబడికి సరుగకుపిల్లల్
చప్పట్లుగొట్టియనుగుదు
రప్పటిలోనొజ్జకొట్టు నయ్య కు. ౫౨

క. గడబిడయనిబాజారున
వడివడిగానెవ్వరయిన వాగుచునుండన్
బడియందుఁ బలకదస్త్రము
విడిచియుఁ బరుగెత్తఁబోకు వేగ కు. ౫౩

క. జుట్టువిరబోసికొనిమసి
బట్టలుగట్టుకొని పిచ్చివానిగనొసలే
బొట్టునులేకుండినను
పట్టపగటిదయ్యమండ్రు పరులు కు. ౫౪

క. మాపులు దీపము బెట్టియు
నోపికతోఁ జదువుకొనుచు నొకనాడైనన్
నీపని మరువక చేసిన
లోపము రాదయ్య చదువు లోనఁ గు. ౫౫

క. నీలుగ దీపము మాపటి
పూటను బెట్టుకొని చదువు పుస్తకమును న
వ్వాటల పాటల మాటల
గోటుగ గడుపంగఁ బోకు కూర్మి కు. ౫౬

క. అవ్వలు దీపము బెట్టియు
గవ్వముతోఁ జల్లఁ జేయు కాలము సందే
చివ్వన లేచి యుపాకము
మవ్వముగను జదువుచుంట మంచి కు. ౫౭

క. పిల్లలు చదువుటఁ గని వెడ
గొల్లని వలె నిల్వఁ బడకు కోతుల వలెనే
చిల్లర పనులను జేయకు
మల్లరి పాలగుచుఁ బోదు వప్పుడె కు. ౫౮

క. సంతోషముతో నాడఁగ
బంతులు సెలవియ్యగానె పదుగురితోడం
బంతులు గోలీల్కప్పల
గంతులు జిరిపట్టెలాడఁ గదలు కు. ౫౯

క. ఏపనికై సనుబంపిన
నాపని బోఁగొట్టి యాటలాడుచునున్నన్

బాఁపడవని పెద్దలుఁదయ
జూపక కొట్టెదరునిన్ను జూచి కు. ౬౦

క. ఆటలనుమరిగిబడికిం గొక
పూఁటయునను బోక పలకపుస్తకములు మీఁ
గాటనఁ బెట్టియు వేళకు
గూఁటికినిలుఁజేరఁ దల్లిగొట్టు కు. ౬౧

క. నిత్యముబడికరుగక తలి
ముత్తవ్వలజెప్పుమనుచు ముందంపినచే
యుత్తరముఁజూపమాష్టరు
బెత్తముచేఁగొట్టునయ్య పిన్న కు. ౬౨

క. ఉడికియునుడకనియన్నము
కడుపునదినబోకు నొప్పిగలుగును రుచిగా
నుడికినయన్నముగూరలు
గుడుచుటసౌఖ్యంబు మంచిగుణము కు. ౬౩

క. పచ్చివిపుచ్చువిపక్షులు
గిచ్చినకాయలనుదినుట గిట్టదుపెద్దల్
మచ్చికతోనిచ్చినవే
పుచ్చుకొనియుదినుట మంచిబుద్ధి కు. ౬౪

క. పప్పన్నమునకుబోయిన
నప్పచ్చులునేయిపెరుగు నాకులువక్కల్
దెప్పించియునీకన్నియు
నిప్పించుమటంచు వాగకెపుడు కు. ౬౫

క. చలికాలమునీయింటను
గలబట్టలఁగప్పికొనుముకాసేపయినన్
మొలబట్టతోడఁదిరుగకు
చలిపుట్టునుజలుబుసేయసాగు కు. ౬౬

క. చలిమంటలనుచువీధిని
గలపుల్లలుదెచ్చి నిప్పుకడపెట్టిననా
చలిమంటబట్టలంటిన
గిలిమంటై పుండౌతాను కీడు కు. ౬౭

క. వడగండ్లదినకువానల
వడివడిగనుబరుగులిడకు వలదనుపండుల్
విడువకతినబోకుమురా
గడగడచలిజన్ని నీకుఁ గలుగు కు. ౬౮

క. దడదడయురుములమెఱుపుల
చెడువానలగురియఁబోడవు చెట్లులమేడల్
గుడిగోపురములనిల్వకు
పిడుగులువడుపాడవు వోట్ల పిచ్చి కు. ౬౯

క. పెద్దలువలదనిచెప్పిన
దెద్దయినను జేయఁబోకు మెఱిఁగిననినుగం
గెద్దని మొద్దని పిలుతురు
బుద్ధిగలిగిమంచిపనికిఁ బొమ్ము కు. ౭౦

క. అయ్యలువలదనిచెప్పినఁ
గొయ్యలువ్రేలాడు చెట్టుఁగొమ్మలఁతోనే

యుయ్యాలలూఁగఁబోకుము
చెమ్మ్యా కాలోవిడుంగఁ జేయుఁ గు. ౨౧

క. కొడవలి గొడ్డలి కత్తెర
పిడికత్తెయు చాకు కత్తిపీటలలో నా
మిడిసిపడి పైనఁ బోయఁగ
గడఁగకు జెయి కాలు దెగును గాన కు. ౨౨

క. పొరుగింటిపిల్లవారలు
పరమాన్నము గారెబూరె పండ్లేవియునన్
బెరిమను దినుచుండుటఁగని
బిరబిర నీవడుగకయ్య పిన్న కు. 23

క. పిల్లలు మెల్లఁగ రమ్మని
గిల్లియు జగడాలు దేకు గిట్టుచు నా
ల్లుదరికిఁ జెప్పిన
నల్లరిగను పట్టిగొట్టు నామె కు. ౨౪

క. రోగులఁ బిచ్చి బికారుల
జోగుల జంగముల పిల్లజుట్టుల వారిన్
మూఁగల ముక్కిడివారిని
నాగడపుం బల్కు బల్కకయ్య కు. ౨౫

క. గ్రుడ్డినిఁ జెవిటిని మూఁగను
బుడ్డలుగలవారిఁ బెద్దబొజ్జలవారిన్
దొడ్డిగ కాళ్లలవారిని
నొడ్డెలనెగతాళి సేయకుండు కు. ౨౬

క. ఉసెవసెయనియాడంగుల
పసిఁదనమునఁ బిలువఁబోకు పరువుపోలఁగురా
పసివాఁడవనుచుఁజూడరు
కసరుచుఁగొట్టుదురు చెంపకాయ కు. ౨౭

క. రారాపోరాయని పెర
వారలఁబిలువంగఁబోకు వారలునిన్నా
తీరునఁబిలిచిననీకే
తీరుసమర్యాదదక్కు ధీర కు. ౨౮

క. గచ్చుటరుంగులనిలిచియు
వచ్చుచుఁబోవుచును దిరుగువారలనెపుడున్
బిచ్చిగమాట్లాడకురా
వచ్చునుగోపంబుమాట వచ్చుఁ గు. ౨౯

క. కాలికిజెప్పులుదొడగక
కాలవకునుబోవమచటఁ గలముండులు నీ
కాలినివిరుగునుజీఁకటి
కాలములోఁదేలుపాము గరచు కు. ౩౦

క. పెంటలుపేడలుదొక్కిన
వెంటనెకాళ్లకడిగికొనక వేసరినను నీ
జంటకుమారులుటిల్లా
లంటనినిన్నంటనియ్య రయ్య కు. ౩౧

క. బట్టలుపోషుచునుగాడ్దెలు
గుట్టంబులుతన్ను బొరుగుకుక్కలుగరచున్

గొఱ్ఱెలుబుఱ్ఱనిచీమను
వెఱ్ఱిగఁజనబోకు వానివెంట కు. ౧౨

క. గొడ్లనుగాయఁగఁజనిగో
గొడ్లనునీవెక్కి దపుడుగొట్టకుమువివా
గొడ్లెక్కిదుముకుడొంకల
గొడ్లనుజనుసపుడు చెల్లరుద్దు కు. ౧౩

క. కోళ్లనుత్రోళ్లనుగట్టి పొ
ట్టేళ్లనుపందెంబువేయు టెఱిగియునీవా
వేళకుఁజూడఁగఁబోకుము
కాళ్లనువొర్రిక్కుదురు సందుగాక కు. ౧౪

క. చుట్టములఁజూచువేడుక
బుట్టినబడిసెలవునీకు బుట్టిననాఁడే
తొట్టుసజనివారలఁగని
గుట్టుగరమ్మయ్యజదువు కొనఁగ కు. ౧౫

క. జలదారిమురుగుపెంటలు
గలతావులనిలువబోకు గబ్బుగలుగురా
తలనొప్పిగలిగియొంటుపై
బలుపలురోగములుపుట్టు బాల కు. ౧౬

క. నిమ్మలజామలదబ్బల
కమ్మనిమామిళ్లపనసఖర్జూరముదా
నిమ్మలనీడలనిలువుము
తుమ్మలకరినిల్వకెపుడు తొలగు కు. ౧౭

క. నెలకొకనాఁడైనను సీ
తలకాయనునూనెచేతఁ దట్టించుము రా
కలలెప్పుడురావునిద్దుర
గలుగునుజదువుటకుఁ దెలివిగలుగు కు. ౧౮

క. పొగచుట్టలుబీడీలును
సిగరెట్టులుతాగఁబోకుఁ జిన్నప్పుడెయా
పొగచేతనుకొమ్మెండును
సొగసగునీపెదవి నలుపుపోకు కు. ౧౯

క. ముక్కుపొడిఁబీల్చుచుండిన
జొక్కాయలుమురికలగును సోలలవలె నీ
ముక్కులచక్కనచెడుదల
కెక్కునుగొంతుకకుఁ జేరునెప్పుడు గు. ౨౦

క. చుట్టలుమీఁటుచు బాజా
ర్నట్టనడుమనిలచినిలచి నవ్వుచుటోపీల్
బెట్టియుబుక్కులుబట్టియు
బొట్టలు దువ్వుచును దిరుగబోకు కు. ౨౧

క. చీట్లాటనేర్చికొనకుము
పోట్లాటలువచ్చు జదువుపోవును బాడై
తిట్లాటలేనిచదువుల
పోట్లాటలునేర్చికొనఁగఁ బొమ్ము కు. ౨౨

క. బడిలోనిబలపమయినను
గుడిలోపలితులసి తోటకూరాకయినన్

గడ కందిపుల్లల గుసను
దటబడకనుదొంగిలించఁ దగదు కు. ౬౩

క. దాడ్లా వేయుటకొ ఎకు దు
కాణంబులఁజూచి దోసకాయలఁ గుసఁగ
బూనికదొంగిల గోకుము
తాళాలో దెబ్బలయ్యె డజను కు. ౬౪

క. తోటలనుదొడ్ల-గోపల
వాటంబగుపండ్లఁజూచి వహ్వారియని యే
చోటనకకొయ్యఁబోకుము
మాటనినినుగొట్టు దోటమాలి కు. ౬౫

క. ఎరిగిన దెరుగనటంచును
నెరుగని దెరుగుదునని యొంగిలిమాటల్
వెరవకఁబలుకకుపలికిన
నరనిముసమునిలువనియ్యరయ్య కు. ౬౬

క. అగలించిన బెదరించిన
పదపదయనినిన్నుఁ గ్రిందఁబడద్రోసినసీ
వదరక బెదరకనిజమును
వదలకురానీకుమేలు వచ్చుఁ కు. ౬౭

క. ఉప్పుని చప్పనిమాటలఁ
జెప్పిన విని వారుసీకుఁ జెప్పినరీతిం
జెప్పకుమెప్పుడబద్ధము
పప్పులుదినకుండ రాలుపండ్లు కు. ౬౮

క. నవ్వులకయినను బద్ధం
బవ్వలతోనయిన నెప్పుడాడకుగీడౌ
నివ్వసుధలోన తంగెడు,
పువ్వయినను దొంగిలించ బోకు కు. ౯౯

క. ఏతప్పు పనులు సేసిన
తాఁతప్పులనయ్యవాళ్లు తగు పెద్దలు ని
న్నా తప్పులడుగ దాచక
నీతప్పుల నొప్పికొనుట నీతి కు. ౧౦౦

క. మస్తుగఁ జదివిన నీకు సి
రస్తాపని వచ్చు డబ్బు రాజేయునురా
మస్తుగ మాలలు వేసియు
ముస్తీబుగఁ దిరుగవచ్చు ముందు కు. ౧౦౧

క. గట్టిగ జదివియు సర్టిఫి
కెట్టును దేకున్న నిన్ను "కేర్లెస్స్" నుచున్
నెట్టిపనియైన నియ్యరు
పొట్టకుఁ గూడైన జిక్కఁ బోదు కు. ౧౦౨

క. వారములోపలఁ బ్రతిశని
వారమునాఁడైన నొక్కవాఁడవె లోకా
ధారుని సంగీతంబులు
కోరికతోఁ బాడుచుండు కురిగ కు. ౧౦౩

క. దేవుని భజనలు చేసెడి
తావులకును బోయి పిల్లతంత్రంబులలో

నీవును జేరక స్వామికి
గావలసిన పాటపాడి కదలు కుమారా. ౧౦౪

క. మాపులు మంచం బెక్కియు
నోపికతో నొక్కసారి యోసర్వేశా
యీపగలు నేను జేసిన
పాపములక్షమింపు మంచు పండు కుమారా. ౧౦౫

క. చిల్కా వేంకటకృష్ణుడు
బల్కినయీ బాలనీతిపద్యము లెల్లన్
గుల్కుచు జదివియు ముద్దుల
చిల్కలకును నేర్పవచ్చుఁ జిన్ని కుమారా. ౧౦౬

క. కుండినసీమను కరణపు
పిండములలో మేటియనఁగఁ బేర్వడసిన పౌ
ఢుండగు బొల్లయ్యామా
త్యుం డేకవివరుని జనకుఁడోయి కుమారా. ౧౦౭

క. ధర హరికరుణఁ బిరంగీ
పురిని గుమారాఖ్యశతకమును గ్రిస్తుశకం
బిరువదవ శతాదిని శా
ర్వరినామక వత్సరమున వ్రాసెఁ గుమారా. ౧౦౮

సంపూర్ణము.